క్లుప్తంగా

చెవిలో పువ్వుతో వీఓఏల నిరసన



చెవిలో పువ్వు పెట్టుకొని వీఓఏల నిరసన

కొండపాక(గజ్వేల్): వీఓఏల నిరసన కొనసాగుతుంది. గురువారం చెవిలో పువ్వు పెట్టుకొని నిరసన తెలిపారు. వీఓఏల సంఘం నాయకులు డబ్బుకార్ శంకర్, దొమ్మాట యాదయ్య, పద్మ, వినోదలు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బాల్‌లక్ష్మి, రేణుక, పుష్ప, అరుణ, చంద్రకళ, తదితరులు పాల్గొన్నారు.

పోస్టు కార్డులతో ఉపాధ్యాయుల ఆందోళన



చిన్నకోడూరులో పోస్టు కార్డులతో ఉపాధ్యాయుల నిరసన

చిన్నకోడూరు(సిద్దిపేట): ఉపాధ్యాయ బదిలీల్లో స్పౌస్ పాయింట్లు తొలగించాలని డిమాండ్ చేస్తూ గురువారం స్పౌస్ టీచర్స్ పోస్టు కార్డుల ద్వారా ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్పౌస్ పాయింట్లు తొలగించాలని సీఎం కేసీఆర్, మంత్రులకు, విద్యాశాఖ సంచాలకులు దేవసేనలకు పోస్టు కార్డుల ద్వారా విజ్ఞప్తి చేశారు. పరిపాలన సౌలభ్యం కోసం పది జిల్లాలను, 33 జిల్లాలుగా మార్చడంతో జిల్లాల పరిధి తగ్గిందని, అలాంటప్పుడు స్పౌస్ పాయింట్లు అవసరం లేదని, వాటిని రద్దు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామస్వామి, దుర్గయ్య, రమేశ్, అజీజ్, గౌస్, ఆంజనేయులు, నర్సింలు పాల్గొన్నారు.

మంత్రికి ఆహ్వాన పత్రిక అందజేత



ఆహ్వాన పత్రికను మంత్రి హరీశ్‌రావుకు అందజేస్తున్న కౌన్సిల్ సభ్యురాలు సద్గుణ

కొండపాక(గజ్వేల్): కుకునూరుపల్లి మండలంలోని బొబ్బాయిపల్లి గ్రామంలో కుర్మ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 26 నుంచి జూన్ 3 వరకు నిర్వహించే బీరప్ప కామరతి కల్యాణోత్సవ ఆహ్వాన పత్రికను గురువారం ఆర్థిక వైద్యారోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు, ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డిలకు వేర్వేరుగా అందజేశారు. హైదరాబాద్‌లోని వారి స్వగృహాల్లో సర్పంచ్ కోల శ్రీనివాస్‌తో కలిసి ఎస్‌ఆర్‌ఈజీఎస్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు సద్గుణ బీఆర్‌ఎస్ నాయకుడు కోల రవీందర్‌లు ఆహ్వాన పత్రికను అందజేశారు. కుర్మ సంఘం నాయకులు భైకని బీరప్ప, ఐయ్యల్లం, మీస రాజయ్య, ఊడెం కొమురయ్య, మీస పోశయ్య తదితరులు ఉన్నారు.

అమ్మవారి దయతో సంతోషంగా ఉండాలి

మాజీ ఎమ్మెల్యే అలిగిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి



పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్‌రెడ్డి

అక్కన్నపేట(హుస్నాబాద్): అమ్మవారి దయతో ప్రజలందరు సంతోషంగా ఉండాలని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే అలిగిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో పెద్దమ్మ తల్లి బోనాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు కేడం లింగమూర్తి, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జంగపల్లి ఐలయ్య పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రం పరిశీలన



మాట్లాడుతున్న జెడ్పీ చైర్‌పర్సన్ రోజాశర్మ

సిద్దిపేటరూరల్: తోర్నాల గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జెడ్పీ చైర్‌పర్సన్ రోజా శర్మ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె రైతులతో మాట్లాడుతూ ధాన్యం విక్రయంలో ఏమైనా ఇబ్బందులు ఎదురవుతున్నాయా, సౌకర్యాలు ఎలా ఉన్నాయంటూ అడిగి తెలుసుకున్నారు.

ఎంపీకి ఆహ్వాన పత్రిక అందజేత

తొగుట(దుబ్బాక): మండలంలోని కాన్గల్ శ్రీ గంగమ్మ దేవాలయ ప్రారంభోత్సవాలకు రావాలని కోరుతు ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ కార్యక్రమంలో గంగపుత్ర సంఘం అధ్యక్షుడు కాముని లక్ష్మీనారాయణ, ఎంపీపీ ఉపాధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ కొమురయ్య, చంద్రారెడ్డి పాల్గొన్నారు.

అలరించిన 'అటరాక్సియా'

ఘనంగా వర్గల్ పూలే గురుకుల మహిళా డిగ్రీకళాశాల వార్షికోత్సవం



పుస్తకావిష్కరణ చేస్తున్న దృశ్యం



నృత్యం చేస్తున్న విద్యార్థినులు

వర్గల్(గజ్వేల్): కళాశాల వార్షికోత్సవం సందర్భంగా క్లాసికల్ నృత్యాలు, సోలో, గ్రూపు డ్యాన్సులు ఉర్రూతలూగించాయి. వర్గల్ జ్యోతిబాపూలే గురుకుల మహిళా డిగ్రీ కళాశాల వేదికగా బుధవారం రాత్రి 'అటరాక్సియా' పేరిట ఎనిమిదో వార్షికోత్సవ వేడుకలు నేత్రపర్వంగా నిర్వహించారు. తాము చదువుతోపాటు సాంస్కృతిక కార్యక్రమాల్లోనూ తీసిపోమన్నట్లు విద్యార్థినులు చక్కని ప్రదర్శనలతో ఆహుతులను అలరించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటేశ్వరరావు అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథులుగా ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ సాగి సుధీర్‌కుమార్, ప్రజాకవి జయరాజ్, సంగీత దర్శకుడు బలేపల్లి మోహన్, ఆర్సీఓ ప్రభాకర్, వీపీ గోవిందరావు, ఏటీపీ వరలక్ష్మి, డాక్టర్ జానకి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ సాగి సుధీర్‌కుమార్ మాట్లాడుతూ మీపై మీరు నమ్మకం కోల్పోకుండా ఉన్నత లక్ష్యాలు నిర్దేశించుకుని ముందుకు సాగాలన్నారు. అతిథులు కళాశాల వార్షిక సంచిక 'కవనం'ను ఆవిష్కరించారు. కళాశాల వీపీ గోవిందరావు రచించిన 'వేదిక్ సైన్స్' పుస్తకాన్ని ఆవిష్కరించారు. కేంద్ర విశ్వవిద్యాలయాల్లో స్నాతకోత్సవ విద్యకు ఎంపికైన విద్యార్థినులకు రూ.10,000 చొప్పున నగదు పారితోషికం అందజేశారు.

పెద్దమ్మ తల్లికి 'వంటేరు' పూజలు



పూజలో పాల్గొన్న వంటేరు ప్రతాప్‌రెడ్డి

కొండపాక(గజ్వేల్): పెద్దమ్మ తల్లి దర్శనం కలగడం అదృష్టంగా భావిస్తున్నామని రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ కార్పొరేషన్ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని ఖమ్మంపల్లి గ్రామంలో పెద్దమ్మ పెద్దిరాజుల కల్యాణోత్సవంలో గురువారం పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముదిరాజ్ కులస్తుల ఆరాధ్య దైవం పెద్దమ్మ పెద్దిరాజులన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షుడు ఆరెపల్లి మహాదేవ్‌గౌడ్, గ్రామ కమిటీ అధ్యక్షుడు జిగ్ర రాజు, మంద శ్రీనివాస్‌రెడ్డి, శంకర్, అహ్మద్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశ్రుభతకు ప్రాధాన్యం

మున్సిపల్ చైర్ పర్సన్ ఆకుల రజిత



మురికి నీటిని పరిశీలిస్తున్న ఆకుల రజిత

హుస్నాబాద్: ఇంటి పరిసరాల పరిశ్రుభతకు ప్రాధాన్యత ఇవ్వాలని మున్సిపల్ చైర్ పర్సన్ ఆకుల రజిత అన్నారు. పట్టణంలోని 5, 14వ వార్డుల్లో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం, ట్రిపుల్ ఆర్ సెంటర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంటి పరిసరాల శుభ్రతతో పాటు వ్యక్తిగత శుభ్రతను పాటించాలన్నారు. ప్రతి ఇంటి నుంచి తడి, పొడి, హానికరమైన చెత్తను వేరు చేసి మున్సిపల్ వాహనానికి అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాజమల్లయ్య, కౌన్సిలర్లు పెరుక భాగ్యరెడ్డి, భూక్యా సరోజ, మాజీ ఎంపీపీ ఆకుల వెంకట్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రచారం చేయాలి

బీజేపీ జిల్లా అధ్యక్షుడు దూది శ్రీకాంత్ రెడ్డి

హుస్నాబాద్: బీజేపీ ప్రభుత్వం దేశంలో అధికారంలోకి వచ్చి 9 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈ నెల 30 నుంచి జూన్ 30వ తేదీ వరకు మహాజన్ సంపర్క్ అభియాన్‌ను విజయవంతం చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు దూది శ్రీకాంత్ రెడ్డి పిలుపునిచ్చారు. హుస్నాబాద్ పట్టణంలోని క్యాస కాంప్లెక్స్‌లో గురువారం సిద్దిపేట జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చే విధంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఇంచార్జి అంజన్ కుమార్ గౌడ్, గంగిడి మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శులు సురేష్, నరేష్, రోశయ్య, హుస్నాబాద్ నియోజకవర్గ నాయకులు బొమ్మ శ్రీరాంచక్రవర్తి, జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి, కోశాధికారి దొడ్డి శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్, పాల్గొన్నారు.

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి



యోగా చేస్తున్న విద్యార్థులు

గజ్వేల్‌రూరల్: విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని గజ్వేల్ సరస్వతీ విద్యా మందిర్ ప్రభందకారి ప్రధాన కార్యదర్శి డాక్టర్ సాయినాథ్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు డాక్టర్ శ్రీధర్, సామాజిక సమరసతా వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ ఆకుల నరేష్‌బాబు పేర్కొన్నారు. పట్టణంలోని శ్రీ సరస్వతీ విద్యామందిర్‌లో 25రోజులుగా నిర్వహిస్తున్న వ్యక్తిత్వ వికాస వేసవి శిబిరం ముగింపు కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల్లో మనోస్థైర్యం నింపే విధంగా దండ యుద్ధ, కరాటేతో పాటు ఫ్లూట్, క్లాసికల్ డ్యాన్స్, యోగా, ఇంద్రజాలం వంటి అంశాలపై శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. విద్యార్థులు చదువుల్లో రాణించడంతో పాటు తమలోని ప్రతిభను చాటుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ పవన్, యోగా గురు రంగాచారి, రాజేందర్‌రెడ్డి, రమణ, కరుణాకర్, కుమార్, చైతన్య, లిఖిత, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి పోటీలకు క్రీడాకారుల ఎంపిక



పోటీలకు ఎంపికైన అజయ్, కిరణ్‌లు

గజ్వేల్‌రూరల్: జాతీయ స్థాయి టార్గెట్‌బాల్ పోటీలకు గజ్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని ఆర్‌అండ్‌ఆర్ కాలనీకి చెందిన ఇద్దరు క్రీడాకారులు ఎంపికైనట్లు అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు మహ్మద్ సమీర్ తెలిపారు. గురువారం గజ్వేల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆర్‌అండ్‌ఆర్ కాలనీకి చెందిన క్రీడాకారులు జి.కిరణ్, ఆర్.అజయ్‌లు ఈ నెల 15, 16 తేదీల్లో మేడ్చల్‌లో నిర్వహించిన టార్గెట్‌బాల్ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. వీరు ఈ నెల 28, 29, 30 తేదీల్లో ఉత్తర్‌ప్రదేశ్‌లో జీఎల్‌ఏ యూనివర్సిటీలో జరిగే సీనియర్ జాతీయ స్థాయి టార్గెట్‌బాల్ పోటీల్లో పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో టార్గెట్‌బాల్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సందీప్ తదితరులున్నారు.

నిధుల మంజూరుపై హర్షం



మాట్లాడుతున్న సుడా చైర్మన్ రవీందర్‌రెడ్డి, గ్రామస్తులు

సిద్దిపేటరూరల్: మండలంలోని బుస్సాపూర్ నుంచి రావురూకుల వరకు రోడ్డు నిర్మాణానికి రూ.13 కోట్లు మంజూరైనట్లు సుడా చైర్మన్ రవీందర్‌రెడ్డి తెలిపారు. గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బుస్సాపూర్ నుంచి రావురూకుల డబుల్‌రోడ్డు నిర్మాణం కోసం ఏళ్లుగా ఎదురు చూశారని, విషయాన్ని మంత్రి హరీశ్‌రావు దృష్టికి తీసుకువెళ్లగానే స్పందించి నిధులు మంజూరు చేశారన్నారు. నిధుల మంజూరుపై గ్రామస్తులతో కలిసి హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్, మాజీ ఎంపీపీ యాదయ్య, నాయకులు పాల్గొన్నారు.

ఇంటింటికీ భారత రాజ్యాంగ పుస్తకాలను అందించాలి

మిరుదొడ్డి(దుబ్బాక): ఇంటింటికీ భారత రాజ్యాంగ పుస్తకాలను అందించాలని డీఎస్‌పీ (ధర్మ సమాజ్ పార్టీ) ప్రచార కార్యదర్శి పెద్దమాతరి లక్ష్మణ్ మహారాజ్ డిమాండ్ చేశారు. రాజ్యాంగ పుస్తకాలను ప్రతి ఇంటికీ అందజేయాలని కోరుతూ మిరుదొడ్డి తహసీల్దార్ ఉదయశ్రీకి వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రచార కమిటీ దీపక్, రవి, రాజు, నవీన్, మనోజ్, దయాకర్, సామాజిక ఉద్యమకారుడు అందె భాస్కర్ పాల్గొన్నారు.

తెలంగాణలో బీజేపీ నాటకాలు సాగవు

ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి



ప్రమోద్ తల్లిదండ్రులను సన్మానిస్తున్న ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్సీ ఫారూఖ్, వెంకటేశ్వర్లు

దుబ్బాకటౌన్: తెలంగాణలో ఎన్ని కపట నాటకాలు ఆడినా బీజేపీని ప్రజలు నమ్మరని మళ్లీ మూడోసారి అధికారంలోకి వచ్చేది బీఆర్‌ఎస్సేనని ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. గురువారం దౌల్తాబాద్ మండలం ఇందుప్రియాల్ మండలంలో ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఎన్నో హామీలు ఇచ్చి ఉప ఎన్నికల్లో గెలిచిన రఘునందన్‌రావు దుబ్బాక నియోజకవర్గంలో ఏం చేసిండో ప్రజలు స్వయంగా చూస్తున్నారన్నారు. రైలు తేలే..రైతులకు ఎడ్లు నాగలియ్యలే, నిరుద్యోగ భృతి లేదు, ఆసుపత్రి లేదు నయాపైస తెచ్చి అభివృద్ధి చేసిన దాఖలాలు లేవని విమర్శించారు. దుబ్బాక నియోజకవర్గంలో మళ్లీ రఘునందన్‌రావును ప్రజలు నమ్మే స్థితిలో లేరని తగిన గుణపాఠం చెప్పేందుకు ప్రజలు ఎదురు చూస్తున్నారన్నారు. కార్యకర్తలకు అన్ని విధాలుగా అండగా ఉంటానని ఈ సందర్భంగా భరోసానిచ్చారు. అనంతరం ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్, జిల్లా ఇంచార్జి వెంకటేశ్వర్లు, యువజన విభాగం సోలిపేట సతీష్‌రెడ్డిలు మాట్లాడారు. తెలంగాణ ఉద్యమంలో అమరుడైన గొడుగుపల్లి ప్రమోద్ తల్లిదండ్రులను వారు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మనోహర్‌రావు, వెంకటయ్య, వెంకటనర్సింహరెడ్డి, మండల అధ్యక్షుడు రణం శ్రీనివాస్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ఔరంగాబాద్ రోడ్డు ప్రమాద ఘటన దురదృష్టకరం

ఎమ్మెల్యే సతీశ్‌కుమార్



నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే సతీశ్‌కుమార్

హుస్నాబాద్: మహారాష్ట్రలోని ఔరంగాబాద్‌లో జరిగిన రోడ్డు ప్రమాద సంఘటన అత్యంత దురదృష్టకరమని, చౌటపల్లికి చెందిన నలుగురు అన్నదమ్ములు మృతి చెందిన ఘటన తనను ఎంతగానో కలచివేసిందని ఎమ్మెల్యే సతీష్‌కుమార్ అన్నారు. మృతులు ఎరుకల కృష్ణ, సంజీవ్, శ్రీనివాస్, సురేష్ కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. ఎంపీపీ మాలోతు లక్ష్మి, జెడ్పీటీసీ భూక్యా మంగ, సర్పంచ్ రమేశ్ తదితరులు ఉన్నారు.

కార్మికుల పక్షపాతి సీఎం కేసీఆర్



పాలాభిషేకం చేస్తున్న ఆటో యూనియన్ నాయకులు

గజ్వేల్‌రూరల్: కార్మిక రంగానికి పెద్దపీట వేస్తూ సీఎం కేసీఆర్ కార్మికుల పక్షపాతిగా నిలిచారని బీఆర్‌టీయూ ఆటో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాల్‌రాజుయాదవ్ పేర్కొన్నారు. కనీస వేతనాల సలహా మండలి చైర్మన్‌గా పి.నారాయణను నియమించడం పట్ల గజ్వేల్ బీఆర్‌టీయూ ఆటో యూనియన్ గురువారం పట్టణంలోని తెలంగాణతల్లి విగ్రహం వద్ద సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అంతని ఆసా, ఫారిద్, కరీం, దయాకర్, రాజుచారి, నీలకంఠం, శ్రీకాంత్, శ్రీనివాస్‌రెడ్డి, కళ్యాణ్, అయూబ్, యాదగిరి పాల్గొన్నారు.

పురాతన ఆలయం.. దాతల సాయంతో పునర్నిర్మాణం

జగదేవ్‌పూర్(గజ్వేల్): జగదేవ్‌పూర్ మండలం జంగంరెడ్డిపల్లి గ్రామంలో రెండు, మూడు వందల చరిత్ర గల శ్రీ కొదండరామచంద్రస్వామి (రామునిబండ) ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠ ఉత్సవాలకు ముస్తాబు అయింది. పురాతన ఆలయం ప్రస్తుతం దాతల సహకారంతో పునర్నిర్మాణం చేపట్టారు. నేటి నుంచి స్వామి వారి విగ్రహ, ధ్వజ స్తంభం ప్రతిష్ఠలకు సిద్ధం చేశారు. 26 నుంచి 31 వరకు విగ్రహ ప్రతిష్ఠోత్సవాలు జరగనున్నాయి.

వైభవంగా దశాబ్ది ఉత్సవాలు జరపాలి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

బెజ్జంకి(సిద్దిపేట): తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను మండలంలో జరుపుకోవాలని మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పిలుపునిచ్చారు. బెజ్జంకి మండల పరిషత్ కార్యాలయంలో గురువారం దశాబ్ది ఉత్సవాల నిర్వహణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలన్నారు. జూన్ 2వ తేదీ నుంచి 21 రోజుల పాటు జరిగే ఈ వేడుకల్లో ఆటా పాటలు, కవి సమ్మేళనాలు, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. ప్రతీ ఒక్కరు ఈ వేడుకలలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎంపీపీ లింగాల నిర్మల, జెడ్పీటీసీ కనగండ్ల కవిత, ఎంపీడీఓ రాము, ఎస్ఐ ప్రవీణ్‌రాజ్, డీటీ పార్థసారథి, ఏఎంసీ చైర్మన్ కచ్చు రాజయ్య, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి, సర్పంచ్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు సంజీవరెడ్డి, మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

గులాబీ జెండా ఎగురవేద్దాం

తొగుట(దుబ్బాక): దుబ్బాక గడ్డపై గులాబీ జెండా ఎగురవేసేందుకు యువత సైనికుల్లా పనిచేయాలని టీఆర్‌ఎస్వీ కార్యదర్శి చేపూరి శేఖర్‌గౌడ్ అన్నారు. మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ యువకుల ఆత్మీయ సమ్మేళనం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుబ్బాక ఎమ్మెల్యేగా కొత్త ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అరుణ్ కుమార్, అనిల్ పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ **మృతుడి కుటుంబాన్ని పరామర్శ**

అక్కన్నపేట(హుస్నాబాద్): కేశావాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు ముత్తినేని నరేందర్ రావు ఇటీవల మరణించగా మృతుని కుటుంబాని హుస్నాబాద్ మాజీ ఎమ్మెలే అలిగిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి పరామర్శించారు. సింగిల్ విండో చైర్మన్ బొలిషెట్టి శివయ్య, కరీంనగర్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఉసకోయిన రాఘవులు, మండల అధ్యక్షుడు జంగిలి అయిలయ్య పాల్గొన్నారు.

◆ **మద్దూరులో..**

మద్దూరు(హుస్నాబాద్): వల్లంపట్ల గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకులు గజ్జల రాంభూపాల్‌రెడ్డి బుధవారం మరణించగా మృతుని కుటుంబాన్ని జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి పరామర్శించారు. ఎంపీపీ బద్దిపడిగె కృష్ణారెడ్డి, ఎంపీటీసీ సత్యకళ ఆనందం తదితరులు పాల్గొన్నారు.

◆ **రుతుప్రేమపై అవగాహన ఉండాలి**

జగదేవ్‌పూర్(గజ్వేల్): రుతుప్రేమపై మహిళలు అవగాహన కలిగి ఉండాలని డీపీఓ దేవకీదేవి, ఎస్‌డబ్ల్యూఆర్‌టీ వాలంటీర్ డా.శాంతి అన్నారు. గురువారం కాశిరెడ్డిపల్లి గ్రామంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీఎల్‌పీఓ వేదావతి, ఎంపీడీఓ శ్రీనివాస్, ఎంపీఓ రాజలింగం, సర్పంచ్ స్వరూప, ఉపసర్పంచ్ ఆండాలు పాల్గొన్నారు.

◆ **వైకుంఠరథం వితరణ**

బెజ్జంకి(సిద్దిపేట): తోటపల్లి గ్రామ పంచాయతీకి రూ.15లక్షలతో నిర్మించిన వైకుంఠరథాన్ని చలిమెడ ఫీడ్స్ సంస్థ అధినేత చెల్మెడ వెంకటేశ్వర్‌రావు గురువారం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ బోయినిపెల్లి నర్సింగారావు మాట్లాడుతూ చలిమెడ అంటేనే సమాజసేవకు, దాతృత్వానికి గుర్తింపన్నారు. అనంతరం వెంకటేశ్వర్‌రావును అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఎంబరి మమత, ఎంపీటీసీ లక్ష్మి పాల్గొన్నారు

◆ **ఉపాధిహామీ సదస్సుకు తరలిన సభ్యులు**

చేర్యాల (సిద్దిపేట): వ్యవసాయ కూలీలు, ఉపాధిహామీ కూలీల సమస్యలు పరిష్కారానికి హైదరబాద్‌లో తపెట్టిన సదస్సుకు కొంగరి వెంకట్ మావో, గొర్రె శ్రీనివాస్, మల్లేశం కనుకవ్వ, బాలమణి తదితరులు పాల్గొన్నారు.

◆ **దళిత ఆత్మీయ సమ్మేళనం వాయిదా**

దుబ్బాక: దుబ్బాక నియోజకవర్గ స్థాయి బీఆర్‌ఎస్ దళిత ఆత్మీయ సమ్మేళనం జూన్ 4వ తేదీకి వాయిదా పడినట్లు కమిటీ చైర్మన్ ఆస యాదగిరి అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఈ నెల 30వ తేదీన జరగాల్సిన ఆత్మీయ సమ్మేళనం అనివార్య కారణాల వలన వాయిదా పడిందన్నారు. ఈ విషయాన్ని దళిత సంఘం నాయకులు, ప్రజలు గమనించాలని సూచించారు. యువజన నాయకులు సోలిపేట సతీష్ రెడ్డి, దళిత సంఘాల నాయకులు కరికే శ్రీనివాస్, పాల్గొన్నారు.

◆ **ఎల్‌ఓసీ అందజేత**

చేర్యాల(సిద్దిపేట): మండలంలోని కడవేర్గు గ్రామానికి చెందిన పిట్టల ఆనందం కుమార్తె అపర్ణ అనారోగ్యంతో బాధపడుతుండగా బీఆర్‌ఎస్‌వీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి గదరాజు చందు, మండల అధ్యక్షుడు అనంతుల మల్లేశంతో కలిసి రూ. లక్ష ఎల్‌ఓసీని గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆరుట్ల రాజు, ఆటో కుమార్, ప్రశాంత్, గదరాజు ప్రశాంత్, మనోహర్ పాల్గొన్నారు.

◆ **27న 5కే రన్**

సిద్దిపేటకమాన్: సిద్దిపేట టూ టౌన్ పోలీస్ ఆధ్వర్యంలో ఈ నెల 27వ తేదీన 5కే రన్ నిర్వహించనున్నట్లు సీఐ రవికుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ రన్‌లో సిద్దిపేట రన్నర్స్ అసోసియేషన్ సభ్యులు, పట్టణ యువతీ యువకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

◆ **కొనుగోలు కేంద్రాల సందర్శన**

చిన్నకోడూరు(సిద్దిపేట): మైలారం, మాచాపూర్, రామంచ గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం ఏపీఎం మహిపాల్ సందర్శించారు. రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తూకం వేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలని, జాప్యం చేయరాదన్నారు. ఆయన వెంట సర్పంచ్ కాల్వ ఎల్లయ్య, సీసీలు శ్రీనివాస్ రెడ్డి, బాల్‌రాజు, సేనాపతి, వీఓఏలు పాల్గొన్నారు.

◆ **పెద్దచెరువు పనులు పూర్తి చేయాలి**

కొమురవెల్లి(సిద్దిపేట): అయినాపూర్ పెద్దచెరువు పనులు వెంటనే పూర్తి చేయాలని మత్స్యపారిశ్రామిక సంఘం అధ్యక్షుడు తేలు ఇస్తారి తహసీల్దార్ లక్ష్మీనారాయణకు గురువారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2010లో చెరువు ఆధునికరించడం కోసం రూ.60కోట్లతో కట్ట మరమ్మత్తులు చేపట్టారన్నారు. ఇప్పటి వరకు 90 శాతం పనులు పూర్తవ్వగా మిగిత పనులు చేయడంలో కాంట్రాక్టర్ జాప్యం చేస్తున్నారని వారు వినతి ప్రతంలో పేర్కొన్నారు.

◆ **నిధుల దుర్వినియోగంపై విచారణ**

హుస్నాబాద్‌రూరల్: హుస్నాబాద్ మండలం మహ్మదాపూర్ గ్రామ పంచాయతీ నిధుల దుర్వినియోగంపై విచారణ జరిపించాలని గౌలిపెల్లి శ్రీనివాస్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. 2020 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఉపాధిహామీ నిధుల్లో అక్రమాలు చోటు చేసుకున్నాయని కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు.

◆ **పెద్దమ్మ ఉత్సవాల్లో పీఏసీఎస్ చైర్మన్**

బెజ్జంకి(సిద్దిపేట): దాచారం గ్రామంలో ముదిరాజ్‌లు నిర్వహిస్తున్న పెద్దమ్మ ఉత్సవాలకు బెజ్జంకి పీఏసీఎస్ చైర్మన్ తన్నీరు శరత్‌రావు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు పోచయ్య, పీఏసీఎస్ వైస్ చైర్మన్ బండి రమేశ్, చెన్నారెడ్డి, విక్రంరెడ్డి, డైరెక్టర్‌లు తిరుపతిరెడ్డి, నరేష్‌బాబు, పాల్గొన్నారు.

◆ **ఎమ్మెల్యే పరామర్శ**

మిరుదొడ్డి(దుబ్బాక): మిరుదొడ్డికి చెందిన దివ్యాంగుడు మొగుళ్ల ఐలయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి హైదరాబాద్‌లోని కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న దుబ్బాక ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్‌రావు గురువారం ఆసుపత్రిలో ఐలయ్యను పరామర్శించారు. ఆయన వెంట మొగుళ్ల మల్లేశం ఉన్నారు.

◆ **ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి**

గజ్వేల్‌రూరల్: రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని బీజేపీ కిసాన్‌మోర్చ గజ్వేల్ పట్టణ అధ్యక్షుడు మర్కంటి ఏగొండ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మార్కెట్‌యార్డులో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. శ్రీనివాస్, విజయ్, రాణి, నవీన్, పాల్గొన్నారు.

◆ **వేతన మండలి సభ్యులుగా నర్సింలు**

సిద్దిపేటజోన్: రాష్ట్ర కనీస వేతన మండలి సభ్యులుగా సిద్దిపేట జిల్లాకు చెందిన మంచే నర్సింలును నియమించారు. జీఓ.14ను రాష్ట్ర కార్మిక సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి రాణి కౌముదిని విడుదల చేశారు.

ప్రయోగాత్మక ప్రక్రియ రుతుప్రేమ : మంజుల



రుతుప్రేమలో మున్సిపల్ చైర్మన్ మంజుల

సిద్దిపేటజోన్: తెలంగాణ రాష్ట్రంలో తొలిసారిగా ప్రయోగాత్మక ప్రక్రియగా రుతుప్రేమ చేపట్టడం జరిగిందని మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రాజనర్స్ అన్నారు. 39వార్డ్ స్వచ్ఛబడిలో కౌన్సిలర్ దీప్తి నాగరాజు ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మంత్రి హరీశ్‌రావు సరికొత్త ఆలోచనకు ప్రతిరూపం రుతుప్రేమ అని పేర్కొన్నారు. మహిళల ఆరోగ్యం కోసం అమలు చేస్తున్నట్టు తెలిపారు. స్వచ్ఛ సిద్దిపేటలో ప్రతీ ఒక్కరు భాగస్వామ్యం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు సుహాసిని, కవిత, సానిటరీ ఇన్‌స్పెక్టర్ మాధవి, తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న దీక్షలు

సిద్దిపేటజోన్: తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఐకెపి సిబ్బంది చేపట్టిన దీక్ష గురువారం కూడా కొనసాగింది. ముస్తాబాద్ చౌరస్తాలో దీక్ష చేశారు. రవి కుమార్, కిష్టయ్య, రాజు, లావణ్య, చంద్రకళ, తదితరులు పాల్గొన్నారు.